నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 14 అక్టోబర్ 2023 | SATURDAY, OCTOBER 14, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు PAGES : 12


## సీఎం సభకు రండి

ఈ నెల 17న సిరిసిల్లలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. సభ ఏర్పాట్లను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు శుక్రవారం పరిశీలించారు. ఆ తర్వాత తంగళ్లపల్లిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సిరిసిల్లలోని మూడో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఇంటింటికీ వెళ్లి, బొట్టుపెట్టి సభకు రావాలని ఆహ్వానించారు.

- సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 13



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని మూడో వార్డులో మహిళకు బొట్టుపెట్టి సీఎం కేసీఆర్ బహిరంగ సభకు రావాలని ఆహ్వానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

కొత్తపల్లి: చింతకుంటలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో చేతులు పైకెత్తి మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతు తెలుపుతున్న కొత్తపల్లి మండల యువకులు





వేములవాడ పట్టణంలోని నాలుగో వార్డులో వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

## మల్కపేట బిడ్డగా మీ ముందుకు వస్తున్నా..

- ఒకసారి అవకాశం ఇవ్వండి
- త్వరలోనే మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం
- మూడేండ్లలోపు సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- కోనరావుపేట మండల ముఖ్య నేతలతో సమావేశం

.. 7లో

# బీఆర్ఎస్ జోష్

..మధ్యపేజీలో

- అందరికంటే ముందే ప్రచారం
- దూసుకుపోతున్న అభ్యర్థులు • అన్ని నియోజకవర్గాల్లో ముమ్మరం
- యువత చేరికతో బీఆర్ఎస్‌లో మరింత ఉత్సాహం
- ఇంకా ఖరారుకాని ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు

బీఆర్ఎస్ దూసుకెళ్తున్నది. అందరికంటే ముందే ప్రచారం ప్రారంభించి హోరెత్తిస్తున్నది. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాకముందే అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే గులాబీ అభ్యర్థులు రంగంలోకి దిగారు. నిత్యం జనంతో మమేకమవుతూ, ఓట్లు అభ్యర్థిస్తున్నారు. తమను ఆశీర్వదిస్తే రాబోయే ఐదేళ్లలో నియోజకవర్గాలను మరింత అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ మద్దతు కూడగడుతున్నారు. కానీ, ప్రతిపక్ష పార్టీలు మాత్రం ఇంకా అభ్యర్థుల వేటలోనే ఉన్నాయి. ఎంపికపైనే కుమ్ములాటలు జరుగుతున్నట్టు తెలుస్తుండగా, టికెట్ దక్కని పక్షంలో ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియని గందరగోళ పరిస్థితులు కనిపిస్తున్నాయి.

- కరీంనగర్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ)



కరీంనగర్ రూరల్: గోపాల్‌పూర్ బీఆర్ గార్డెన్‌లో చేరికల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

### యాభై రోజులు పని చేయండి..

## ఐదేండ్లు సేవ చేస్తాం

- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌తో మాట్లాడి పరిశ్రమ తీసుకువస్తా
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- చింతకుంటలో యువకులతో ఆత్మీయ సమ్మేళనం
- మంత్రి గంగులను మళ్లీ గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ

.. 2లో

## ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
- కలెక్టరేట్‌లో ఎంసీఎంసీ, మీడియా, ఫిర్యాదుల కేంద్రాలు ప్రారంభం

.. 8లో



కలెక్టరేట్‌లో ఫిర్యాదుల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ జయంతి



## పూల పండుగకు వేళాయె..

- ఇక తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సంబురాలు
- నేడు ఎంగిలిపూలతో మొదలు
- ఆడిపాడనున్న ఆడబిడ్డలు • పూదోటలుగా మారనున్న వాకిళ్లు

.. 2లో

**బతుకునిచ్చిన రామన్నకు భారీ మెజార్టీనిస్తాం** • కేటీఆర్‌కు మద్దతుగా పాలిస్టర్ అసోసియేషన్ ఏకగ్రీవ తీర్మానం

..8లో